ప్రమాణం చేస్తున్న భద్రకాళీ ఆలయ ధర్మకర్తలు

భద్రకాళీ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి: నాయిని

వరంగల్, జూన్ 21: వరంగల్ నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ ఆలయ అభివృద్ధికి నూతన ధర్మకర్తల మండలి కృషి చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. చైర్మన్‌గా డాక్టర్ బీ శివసుబ్రమణ్యం, ధర్మకర్తలుగా తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీశ్, మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా పార్నంది నర్సింహమూర్తితో ఆలయ ఈవో శేషుభారతి ప్రమాణం చేశారు. ఈ పదవిలో ఏడాది కాలంపాటు కొనసాగనున్నారు.

సిటిజన్ చార్టర్‌ను పక్కాగా అమలు చేయాలి

కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కమిషనర్

వరంగల్, జూన్ 21: పౌరసేవలకు సంబంధించిన సిటిజన్ చార్టర్‌ను పక్కాగా అమలు చేయాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. శనివారం ఆమె కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగులతో ఆస్తి పన్నుల తీరుపై సమీక్షించారు. ఫైళ్లు పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలన్నారు. అనంతరం ఆమె బాలసముద్రంలోని క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్‌ను ఆమె సందర్శించారు. కచ్చితత్వంతో అభివృద్ధి పనుల నాణ్యత నిర్ధారణ చేయాలని కమిషనర్ ఆదేశించారు. తర్వాత 31వ డివిజన్‌లో గాయత్రినగర్‌లో రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, శ్రీ ఎర్రమంటి విక్రమ్, తండ్రి: ఎర్రమంటి కిష్టయ్య ఈ దిగువ చూపబడిన ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు అనగా రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం. 4259/2006, తేది: 15-11-2006, అమ్మినవారు 1) మాదం వెంకట లచ్చమ్మ, 2) అరుకొండ బతుకమ్మ, వీరి తరపున జి.పి.ఏ. ఏజెంటుగా నంద్యాల హన్మంతరెడ్డి గారి ప్రసాద్‌రెడ్డి ఈ యొక్క దస్తావేజు పోయినవని తెలిపినారు. కావున, ఇట్టి దస్తావేజుకు గానీ లేదా ఈ దిగువ చూపబడిన ఆస్తికి గానీ ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నయెడల, ఈ ప్రకటన వెలువడిన 7 దినములలోగా ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు. లేనియెడల, ఎటువంటి అభ్యంతరాలు లేవని పరిగణించగలము. ఈ ప్రకటన ఎర్రమంటి విక్రమ్ గారి అనుమతితో ఇవ్వనైనది.

ఆస్తి షెడ్యూల్

హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, చింతగట్టు రెవెన్యూ గ్రామంలోని ప్లాట్ నెం. 349, దీని యొక్క విస్తీర్ణం: 200.00 చ.గజాలు, దీనికి సమానం 167.22 చ.మీటర్లు, దీని యొక్క సర్వే నెం. 78 & 79, సదరు ఆస్తికి సంబంధించిన **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 348, **పడమర:** ప్లాట్ నెం. 350, **ఉత్తరం:** ప్లాట్ నెం. 328, **దక్షిణం:** 33 ఫీట్ల రోడ్.

సం/- బి.బి. ప్రసాద్, అడ్వకేట్

1-7-840/206, లహరి భారతి అపార్ట్‌మెంట్స్, హంటర్ రోడ్, వరంగల్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, హనుమకొండ, **సెల్: 9849558583.**

కవి, రచయిత రంగారావు మృతి

రంగారావు (ఫైల్)

పోచమ్మమైదాన్, జూన్ 21: ప్రముఖ కవి, రచయిత, సాహితీవేత్త, ప్రొఫెసర్ మాదిరాజు రంగారావు శనివారం ఉదయం మృతి చెందారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీలో మృతి చెందిన రంగారావుకు కాళోజీ ఫౌండేషన్, మిత్ర మండలి సభ్యులు నివాళులర్పించి, సంతాపం ప్రకటించారు. ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల రామశాస్త్రీ, వీఆర్ విద్యార్థి, సాహితీవేత్తలు అంపశయ్య నవీన్, పొట్లపల్లి శ్రీనివాసరావు, పందిళ్ల అశోక్‌కుమార్, ఆచార్య బన్న ఐలయ్య, ఘంటా రామిరెడ్డి, కేశిరెడ్డి మాధవి, డాక్టర్ ఆగపాటి రాజ్‌కుమార్, అనిశెట్టి రజిత ఉన్నారు.

భీలావరంగల్: కోటలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న కలెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లాల్

నర్సంపేట : యోగాసనాలు వేస్తున్న పట్టణ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు

వర్ధన్నపేట: అంగన్‌వాడీ కేంద్రంలో యోగా చేస్తున్న చిన్నారులు

యోగాతో ఆరోగ్యం

- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ఆసనాలు వేసిన విద్యార్థులు, అధికారులు
- యోగా మన సాంస్కృతిక గొప్పతనం
- కోటలో ఆసనాలు వేసిన కలెక్టర్ సత్యశారద

భీలావరంగల్: చారిత్రక వారసత్వాన్ని, ఆరోగ్య సాధనకు ముడిపెట్టిన యోగా అత్యంత స్ఫూర్తిదాయమైనది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు కోటలో యోగా పరిమళం గుభాలించింది. యోగాసనాలతో కీర్తితోరణాల ప్రాంగణంలో ప్రాణామ్యాయం ప్రతిధ్వనించింది. ప్రకృతి మాధుర్యానికి జతకట్టిన యోగాసనాల ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. కలెక్టర సత్యశారద, పద్మశ్రీ అవార్డు గ్రహీత కే సోంలాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులు, జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో యోగా గురువు అమృతవల్లి ఆసనాలు వేయించారు. యోగాసనాలు ఒక వైపు.. మరో వైపు కాకతీయుల కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన తోరణాలు, శిల్పాలపై పడిన భానుడి లేలేత కిరణాలు ప్రత్యేక ఆహ్లాదాన్ని కలిగించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక ప్రదేశాల్లో యోగా చేయడం మన సంస్కృతి గొప్పదనాన్ని గుర్తు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవనశైలిలో అంగీకరించాలన్నారు. అలాగే, శివనగర్‌లోని గోల్డెన్ ఓక్ స్కూల్, ఏకశిల డీజీ స్కూల్‌లో విద్యార్థులు యోగాసనాలు వేశారు.

యోగాతో మానసిక ప్రశాంతత

నర్సంపేట/వర్ధన్నపేట/కరీమాబాద్: నర్సంపేట పట్టణంలోని కోర్టులో తాలూకా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, సబ్ జడ్జి వరూధిని న్యాయవాదులతో కలిసి యోగా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. అలాగే, మండలంలోని గురిజాల హైస్కూల్, పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, ముత్తోజిపేట, మహేశ్వరం హైస్కూళ్లు, పట్టణంలోని మినీ స్టేడియంలో వాకర్స్ యోగా చేశారు. వర్ధన్నపేటలోని భారతీయ నాటక కళాసమితి ఆవరణ, మండలంలోని ఉప్పరపల్లి, ల్యాబర్తి, ఇల్లంద, వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగా వేడుకలు నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు పిల్లలకు యోగాపై అవగాహన కల్పించారు. కరీమాబాద్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని కివీ పాఠశాల, న్యూ కౌటిల్యాస్ ఎస్ఏ పాఠశాల, కాకతీయ పాఠశాల, బ్రిలియంట్ పాఠశాలలో యోగా డే వేడుకలు నిర్వహించారు. అలాగే, మామునూరులోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ పూజ ఆధ్వర్యంలో పీటీసీ సిబ్బంది యోగాసనాలు వేశారు. మామునూరులోని సెంట్రల్ జైలు ఆవరణలో యోగా ఉపాధ్యాయులు ఉల్లి శ్రీనివాసచారి, భవానీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

వాడవాడలా యోగా వేడుకలు

వరంగల్‌చౌరస్తా/చెన్నారావుపేట/ఖానాపురం/సంగెం/దుగ్గొండి/పోచమ్మమైదాన్/గీసుగొండ/నల్లబెల్లి/పర్వతగిరి: కాకతీయ మెడికల్ కళాశాల, ఎంజీఎం హాస్పిటల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అనంతలక్ష్మి ఆయుర్వేద వైద్యశాలలో యోగా వేడుకలు నిర్వహించారు. ఎంజీఎం అకాడమిక్ హాలులో నర్సింగ్ ఆఫీసర్స్ ఇందిరా, సుధారాణి, పద్మ ఆధ్వర్యంలో యోగా గురువు మహేశ్ పర్యవేక్షణలో వేడుకలు జరిగాయి. కాకతీయ మెడికల్ కళాశాల మైదానంలో వికాస తరంగిణి హనుమకొండ, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ, కేఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాలో కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ నందకుమార్‌రెడ్డి, ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి పాల్గొన్నారు. అనంతలక్ష్మి ఆయుర్వేద వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులు, కార్పొరేటర్ అనిల్‌కుమార్ యోగాసనాలు వేశారు. ఐఎంఏ హాలులో అధ్యక్షుడు డాక్టర్ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. చెన్నారావుపేటలోని కేజీబీవీలో పిల్లలతో కలిసి టీచర్లు, వైద్యాధికారి సరోజ యోగా చేశారు. సిద్ధార్థ గురుకులంలో చైర్మన్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలు యోగాసనాలు వేశారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ సునీత నిత్యం యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నెక్కొండలో యోగా దినోత్సవ ఆవశ్యకత, సత్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంగెం మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పోస్టర్ మేకింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ముమ్మిడివరంలోని సిద్ధార్థ పాఠశాల ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు యోగా చేశారు. దుగ్గొండి మండలంలో అన్ని పాఠశాలలు, రాయపర్తి మండలకేంద్రంలో ఆయూష్ దవాఖాన వైద్యాధికారి గజవెల్లి ఉషారాణి ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలల్లో యోగా వేడుకలు నిర్వహించారు. వరంగల్ దేశాయిపేటలోని సీకేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కాశీబుగ్గలోని ఓసిటీలో, నల్లబెల్లి మండలం, గీసుగొండ మండలం ఎలుకుర్తి ఆయుర్వేదిక్ పల్లె దవాఖానలో డాక్టర్ మైదం రాజు ఆధ్వర్యంలో యోగా వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. అలాగే, పర్వతగిరి మండలంలో వేడుకలు జరిగాయి.

యోగాసనాలు వేస్తున్న కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ నందకుమార్‌రెడ్డి, కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకుమార్‌రెడ్డి

కరీమాబాద్: యోగాసనాలు వేస్తున్న వరంగల్‌లోని కివీ పాఠశాల విద్యార్థులు



బాధిత కుటుంబానికి సరుకులు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాజకీయాలకతీతంగా సేవలు అందిస్తా

రాయపర్తి, జూన్ 21: కష్టాల్లో ఉన్న మండలంలోని ప్రజలందరికీ రాజకీయాలతీతంగా సేవలందిస్తానని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, చేరికల కమిటీ మండల కన్వీనర్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరఫున నిత్యావసర వస్తువులు, ఆర్థిక సాయాలు అందజేశారు. అలాగే, మండలకేంద్రంలో శ్రీముత్యాలమ్మ, ఎర్ర మార్కమ్మను దర్శించుకున్నారు. మండలంలోని పలు గ్రామాల యువజన సంఘాలకు క్రికెట్ కిట్లు అందజేశారు. ఆయన వెంట ఫౌండేషన్ ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్ విజయానికి సోపానాలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి సోపానాలుగా ఉపయోగపడతాయని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు పార్టీ గ్రామ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ పార్టీ బలపర్చిన అభ్యర్థుల విజయానికి సైనికుల్లా పని చేయాలని కోరారు. నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, బందెల బాలరాజు, గాదె రవీందర్‌రెడ్డి, అయిత రాంచందర్, రామ్ యాదవ్, ఉప్పలయ్య, మహ్మద్ అక్బర్, యాదగిరి, వెంకటేశం, అశోక్, ఉబ్బని సింహాద్రి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి'

కరీమాబాద్, జూన్ 21: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. ఉర్సు గుట్ట వద్ద ఉన్న సీపీఎం కార్యాలయంలో శనివారం జిల్లా కార్యదర్శి రంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ కాలయాపన చేస్తున్నదని ధ్వజమెత్తారు. అప్పుడు హామీలు ఇచ్చి ఇప్పుడు బడ్జెట్ లేదని చెప్పడం సరికాదన్నారు. నగరంలో గుడిసెలు వేసుకున్న పేదలకు, పోడు భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను దారుణంగా హత్య చేస్తున్నదని ఆరోపించారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

వర్ధన్నపేట, జూన్ 21: ఆరోగ్యాలు, కుటుంబాలను నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో భాగంగా శనివారం వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడడం వల్ల ఆరోగ్యాలు దెబ్బతినడంతోపాటు ఉజ్వల భవిష్యత్ నాశనం అవుతుందని సూచించారు. నేటి సమాజంలో డ్రగ్స్ వినియోగం పెద్ద సమస్యగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతతోపాటు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత విద్య, క్రీడలు, ఇతర సామాజిక విషయాలపై దృష్టి సారించాలని కోరారు.

పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న గది సీజ్

నర్సంపేట, జూన్ 21: పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ విక్రయిస్తున్న ప్రైవేటు పాఠశాల గదిని శనివారం ఎంఈవో కొర్ర సారయ్య సీజ్ చేశారు. మదర్స్‌ల్యాండ్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తుండగా ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ విద్యార్థి సంఘాల నాయకులు ఎంఈవోకు సమాచారం ఇచ్చారు. ఆయన ఘటనా స్థలానికి చేరుకొని విచారణ జరిపి గదిని సీజ్ చేశారు. ఆయన వెంట విద్యార్థి సంఘాల నాయకులు మార్త నాగరాజు, ఎండీ రోహిత్, పోలబోయిన రాజు ఉన్నారు.

నర్సరీని సందర్శించిన డీపీవో

నెక్కొండ, జూన్ 21: మండలంలోని పనికర నర్సరీని డీపీవో కె.కల్పన శనివారం సందర్శించారు. అలాగే, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ, పనికర జీపీలను తనిఖీ చేసి కార్యదర్శులు డి.సదానందం, నరేశ్‌కు సూచనలు చేశారు. ఎంపీవో దయాకర్ ఉన్నారు.

విద్యతోనే బాలికలకు బంగారు భవిష్యత్

ఖానాపురం, జూన్ 21: విద్యతోనే బాలికలకు బంగారు భవిష్యత్ ఉంటుందని స్త్రీశిశు సంక్షేమ శాఖ జిల్లా కో ఆర్డినేటర్ పావని అన్నారు. మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో బేటి బచావో బేటి పడావోపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికల నిష్పత్తి ఏటేటా తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. లింగ సమానత్వం అవసరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను బాలికలు వినియోగించుకోవాలని సూచించారు. ఆమె వెంట కార్యదర్శి సుప్రజ, హర్షిత ఉన్నారు.

నర్సంపేటలో ఫుడ్ ఫెస్టివల్

నర్సంపేట, జూన్ 21: పట్టణంలోని అంగడిరోడ్డులో శనివారం సాయంత్రం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్ట్రీట్ వెండర్స్ ఫుడ్ ఫెస్టివల్‌ను కలెక్టర్ సత్యశారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు, తినుబండారాలను పరిశీలించారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న రాయితీలు, పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, జూన్ 21: సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రావుల రణధీర్ సూచించారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు సైబర్ నేరాలు, సోషల్‌మీడియాపై అవగాహన కల్పించారు. హెచ్ఎం ఎలగొండ రామస్వామి, ఉపాధ్యాయులు సుశీల, విజయలక్ష్మి పాల్గొన్నారు.

'అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలి'

గిర్మాజీపేట, జూన్ 21: మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల కళాశాలల్లో అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు విద్యార్థి సంఘాల నాయకులు శనివారం జిల్లా ఆర్‌సీవో రాజ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గురుకుల పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించడంతో కాంపిటీషన్ పెరిగిందని, అదనపు సెక్షన్లు ఏర్పాటు చేసేలా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల కార్యదర్శి డాక్టర్ సైదులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎలుకుర్తిలో ఒకరి ఆత్మహత్య

గీసుగొండ, జూన్ 21: ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఎలుకుర్తిలో జరిగింది. ఎస్సై కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెదిన మంద బాబు(56) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెందిన అతడు శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసున్నాడు. మృతుడి భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

బాధితుడి రెండు కాళ్ల తొలగింపు

పర్వతగిరి, జూన్ 21: ఇటీవల జమాల్‌పురంలో విద్యుదాఘాతంతో గాయపడిన కాంట్రాక్టు వర్కర్ అసావత్ బాలోజీ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. శనివారం అతడి రెండు కాళ్లు తొలగించినట్లు భార్య లలిత తెలిపారు. తన భర్త చావుబతుకుల్లో ఉన్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితికి కారణమైన చౌటపల్లి ఏఎల్ఎం నిశాంత్‌వర్మపై చర్యలు తీసుకోవాలని కోరింది.

కారు ఢీకొని రైతు మృతి

దస్రూ(ఫైల్)

గీసుగొండ, జూన్ 21: వ్యవసాయ పనులకు వెళ్తున్న రైతును కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలో జరిగింది. సూర్యతండాకు చెందిన ఆంగోత్ దస్రూ(60) శనివారం మధ్యాహ్న తన వ్యవసాయ బావి వద్దకు టీవీఎస్ ఎక్సల్‌పై వెళ్తున్నాడు. వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు కారు డ్రైవర్‌ను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మృతుడికి భార్య ధ్వాలమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

'డయేరియా మరణాలను అరికట్టాలి'

భీలావరంగల్, జూన్ 21: జిల్లాలో డయేరియా మరణాలను అరికట్టాలని కలెక్టర్ సత్యశారద అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం డయేరియా క్యాంపియన్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా గ్రామాల్లో క్లోరినేషన్ చేసిన నీటిని అందించాలన్నారు. డయేరియా నివారణకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. వైద్య, ఆరోగ్యశాఖ, స్త్రీ-శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, విద్యాశాఖ, డీఆర్డీవో, మిషన్ భగీరథ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో 0-5 ఏళ్లలోపు పిల్లలను గుర్తించి ఓఆర్ఎస్, జింక్ ట్యాబ్లెట్లు అందించాలన్నారు. ఈ నెల 16 నుంచి 31 వరకు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో డయేరియాపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వానకాలం పంటల ప్రణాళికలపై సమీక్షించారు.

'ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్టు సరికాదు'

కాశీబుగ్గ, జూన్ 21: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బీఆర్ఎస్ వర్ధన్నపేట డివిజన్ ఫోరం కన్వీనర్, వరంగల్ పీఏసీఎస్ డైరెక్టర్ నేరళ్ల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర పాలనను గాలికొదిలేసి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఎద్దేవా చేశారు. కౌశిక్‌రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నర్సంపేట: జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి మండలకేంద్రంలో..

దుగ్గొండిలో..

జయశంకర్ సార్‌కు నివాళి

ఆయన సేవలను కొనియాడిన బీఆర్ఎస్ నేతలు, తెలంగాణ వాదులు

నర్సంపేట/ఖానాపురం/నల్లబెల్లి/దుగ్గొండి, జూన్ 21: తెలంగాణ సిద్ధాంత కర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతిని శనివారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. నర్సంపేటలోని అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి, ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి చుక్కాణిగా ఉంటూ, తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తుచేశారు. మలిదశ ఉద్యమానికి, ఉద్యమనేత కేసీఆర్‌తో కలిసి తెలంగాణ ఆకాంక్ష రాష్ట్ర నలుమూలలకు తెలిపేలా ఉద్యమించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, సుదర్శన్, మాజీ కౌన్సిలర్లు నాగిశెట్టి పద్మ-ప్రసాద్, దేవోజు తిరుమల-సదానందం, వాసం సాంబయ్య, మహబూబ్ పాషా, గందె చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, నాయకులు రవి, సాలన్న, మంద ప్రసాద్, దొమ్మాటి నంతోష్, దేవోజు హేమంత్, నల్లా రవీందర్, రాజు పాల్గొన్నారు. ఖానాపురంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. బందారపు శ్రీనివాస్, బూస అశోక్, సొసైటీ డైరెక్టర్ ఆబోత్ అశోక్, మచ్చిక అశోక్, కోరె సుధాకర్, విజయ్ పాల్గొన్నారు. నల్లబెల్లి మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, నాయకులు సార్‌కు నివాళులర్పించారు. దుగ్గొండి మండలకేంద్రంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నాయకులు గుండెకారి రవీందర్, కామిశెట్టి ప్రశాంత్, గ్రామ అధ్యక్షుడు కుసర